క్లుప్తంగా

వీరాచారికి సన్మానం



వీరాచారిని సన్మానిస్తున్న నిర్వాహకులు

భానుపురి : శ్రీశ్రీ కళావేదిక తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో నిర్వహించిన 127వ జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, శ్రీశ్రీ కళావేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారిని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం, కన్వీనర్ కొల్లి రమావతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొమ్మాలకు ఎమ్మెల్యే సామేలు రాక

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని కొమ్మాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలు రానున్నారని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం ఆదివారం తెలిపారు. గ్రామంలో ఓపెన్‌జిమ్ సెంటర్, మర్రిబాయితండాలో కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రానికి చెందిన యడవెల్లి స్వాతి ఇటీవల మృతి చెందింది. దీంతో ఆదివారం ఆమె భర్త సతీష్‌కు అతడి పదో తరగతి స్నేహితులు రూ. 20వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం స్వాతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జిల్లా అధ్యక్షుడిగా సోమరాజు

తిరుమలగిరి : వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన ఆరాని సోమరాజు నియమితులయ్యారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట సుంకరి ప్రసాద్, స్వాతి, సోమేశ్వర్, జి.రాజేందర్, సిరిగిరి ఉపేందర్, స్వాతి, వినయ్ ఉన్నారు.

ఓటరుగా నమోదు కావాలి

నూతనకల్ : అర్హత కల్గిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ శ్రీనివాస రావు కోరా రు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్ ఓటర్లందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

మహిళలకు చీరల పంపిణీ



చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ ప్రేమలత

నాగారం : మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పసుపులేటి ప్రేమలతవెంకట్ రెడ్డి ఈ నెలాఖరుతో తన పదవి కాలం ముగుస్తుండటంతో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహిళా వార్డు సభ్యులకు, అంగన్‌వాడీ టీచర్లకు, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశలకు, వీబీకేలకు రూ.15వేల విలువ గల చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆలీసా, సంధ్య, పద్మ, రాణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశలు, వీబీకేలు పాల్గొన్నారు.

మండల కమిటీల ఎన్నిక

మునగాల : మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ తురుగంటి అంజయ్యమాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా గుడిపాటి కనకయ్యమాదిగ, మండల అధికార ప్రతినిధిగా జిల్లేపల్లి లింగరాజుమాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లంజేపల్లి నాగరాజుమాదిగ, మండల ఉపాధ్యక్షులలుగా గద్దల అశోక్, బచ్చలకూరి వెంకటేశ్వర్లుమాదిగ, కత్తి శ్రీనుమాదిగ, ప్రధాన కార్యదర్శులుగా సూరేపల్లి గోపిమాదిగ, పందిరి వెంకటేశ్, మండల కార్యదర్శులుగా రాంపంగు లింగయ్య, లంజేపల్లి వీరబాబు, మేరుగ వెంకటేశ్వర్లు, మండల ప్రచార కార్యదర్శిగా గంట అశోక్‌మాదిగ, మండల కోశాధికారిగా నెమ్మాది రామారావు, మండల సహాయ కార్యదర్శులుగా లంజేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లేపల్లి వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. అదే విధంగా ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా లంజేపల్లి శ్రీనుమాదిగ, మండల అధికార ప్రతినిధిగా నెమ్మాది రవితేజ, మండల ఉపాధ్యక్షుడిగా చిర్రా సురేష్ మాదిగను ఎన్నుకున్నారు.

మార్కెట్ కమిటీ ఏర్పాటెప్పుడో..

- ముగిసిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ పాలకవర్గ పదవీకాలం
- రిజర్వేషన్ల అమలుపై నూతన ప్రభుత్వ నిర్ణయం కోసం ఆశావహుల ఎదురుచూపు
- ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలను సంప్రదిస్తున్న నాయకులు



తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

తిరుమలగిరి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీ కాలం ముగిసింది. కొత్త ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు దాటినా కొత్త పాలకవర్గాన్ని నియమించలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్లలో తిరుమలగిరి మార్కెట్ ఒకటి. మార్కెట్ కమిటీ పదవీ కాలం 2014కు ముందు ఉన్న కాంగ్రెస్ హయాంలో రెండు సంవత్సరాలు ఉండేది. కానీ కేసీఆర్ ప్రభుత్వం కొత్తగా మార్కెట్ కమిటీ పదవీ కాలాన్ని సంవత్సరానికి కుదించడంతోపాటు మార్కెట్ కమిటీ పాలక వర్గాల నియామకాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని చట్ట సవరణలు చేసింది. ఆ తరువాత పదవీ కాలాన్ని రెండేళ్లకు పెంచింది. ఓసీ, బీసీ, జనరల్, ఎస్సీ, ఎస్టీ మహిళా వర్గాలకు రిజర్వేషన్లను కల్పించింది. ఈ మేరకు జనరల్ మహిళా చైర్మన్‌గా విజయాయాదవరెడ్డి, జనరల్ కేటగిరిలో మూల అశోక్‌రెడ్డి, బీసీ మహిళా కేటగిరిలో కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్‌లు పదవులు నిర్వహించారు. ఆ తరువాత జనరల్ మహిళకు అవకాశం ఉన్నట్లుగా మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్పుడు ప్రభుత్వం మారింది. పాత ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్లను కొత్త ప్రభుత్వం అమలు చేస్తుందా.. రద్దు చేస్తుందా అన్నది ఉత్కంఠగా మారింది.

తిరుమలగిరి మార్కెట్ పరిధిలో..

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ పరిధిలో తిరుమలగిరి, నాగారం, జాజిరెడ్డిగూడెం మండలాలకు చెందిన వారికే వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పదవులు రానున్నాయి. తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు సూర్యాపేట జిల్లా నుంచే కాకుండా జనగామ, యాదాద్రిభువనగిరి, మహబూబాబాద్ జిల్లాల నుంచి ప్రతి రోజు వివిధ రకాల సరుకులు వస్తుంటాయి. లక్షల రూపాయల లావాదేవీలు సాగుతాయి. పెద్ద ఎత్తున మార్కెట్‌కు రైతులు వస్తుంటారు. కోట్ల రూపాయల ఆదాయం మార్కెట్‌కు చేకూరుతుంది. అందుకే వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన పలువురు నాయకులు చైర్మన్ పదవి కోసం కొత్త ప్రభుత్వంలో మంత్రులు, శాసన సభ్యుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం పెట్టిన నిబంధనలను కొత్త ప్రభుత్వం తొలగిస్తుందని భావిస్తున్నారు.

ఇంటింటికీ అయోధ్య రాముడి అక్షింతలు



అర్వపల్లి : అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు



నాగారంబంగ్లాలో..

అర్వపల్లి : అయోధ్యలో సోమవారం జరిగే రామ మందిరం ప్రారంభోత్సవం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను పురస్కరించుకొని అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలకు ఆదివారం అడివెంల గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు జరిపారు. అనంతరం అక్షింతలను ఊరేగింపు వెళ్లి గ్రామంలో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ప్రతిష్ఠ రోజు ఇంటింటికీ దీపాలు వెలిగించి పూజలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాల ఏడుకొండలు, బోయపల్లి రవి, సైదులు, లింగయ్య, వెంకన్న, అంజయ్య, శ్రీను, లింగరాజు, పరమేష్, సందీప్, కోటయ్య, భక్తులు పాల్గొన్నారు.

నాగారం బంగ్లాలో..

నాగారం : అయోధ్యలో సోమవారం జరిగే రామ మందిర ప్రారంభోత్సవం, శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న అయోధ్య రాముడి అక్షింతలను ధర్మ జాగరణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాగారం బంగ్లా గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అయోధ్య రాముడి అక్షింతలు ఇటీవల మండలంలోని ఫణిగిరి రామాలయానికి చేరాయని, ఈ అక్షింతలకు గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామాల్లో ఇంటింటికీ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం కర్ణాకర్, బయ్యం వెంకన్న, కోట సోమలింగం, బెల్లి నరేష్, వీరన్న, బయ్యం లింగయ్య, కర్ణాచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని హాలవత్ తండాలో ఆదివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. అదే విధంగా శ్రీరామ చిత్ర పటాలు, కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, దేవులా, శంకర్, రమేష్, లచ్చు, సంతోష్, గిరి, నాగు, వెంకటేష్, గణేష్, బాలు, అశోక్, మనోజ్, వినోద్ పాల్గొన్నారు.

ఘనంగా శోభాయాత్ర

పెన్‌పహాడ్ : అయోధ్యలో సోమవారం జరిగే రామాలయ ప్రారంభోత్సవం, రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



చివ్వెంల : హాలవత్ తండాలో..



పెన్‌పహాడ్ : చీదెళ్లలో శోభాయాత్ర..

ఆంజనేయస్వామికి పూజలు

అర్వపల్లి : అయోధ్యలో సోమవారం జరిగే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ వేల్పుచర్లలోని ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అభిషేకం జరిపారు. ప్రతిష్ఠ సందర్భంగా ప్రతి ఇంటిపై రాముడి జెండా ఎగురవేసి దీపాలు వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి సాంబయ్య, చిక్కుల శేఖర్, అర్చకులు ఎం.రాజుశర్మ, శివ, గ్రామస్తులు కె.సైదులు. పవన్, సందీప్, డెంకల శంకర్, శివ, గణేష్, శేఖర్, సత్తయ్య, రాము పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దారుఢ్యం

చివ్వెంల : క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందని సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సూర్యాపేటలోని శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్ పోటీల్లో విజేతలను అభినందించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గేమ్స్ సెక్రటరీ కోక రంజిత్ కుమార్, కోశాధికారి రాచకొండ యాదగిరి, పీడీలు నాతి సవీందర్ కుమార్, కొంపెల్లి లింగయ్య, లైబ్రరి సెక్రటరీ కొణం రఘురామయ్య, ఆర్.లింగయ్య, సుంకర రవికుమార్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

భానుపురి : పట్టణ పరిధి 2వ వార్డు కోమటికుంటలోని తెలుగు బాప్టిస్టు చర్చిలో పేద క్రైస్తవులకు కౌన్సిలర్ మామిడి గౌరయ్య ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ దేవదాసు, చర్చి సభ్యులు గట్టు సతీష్, మామిడి శ్రీను, వెంపటి క్రాంతికుమార్, మామిడి చిన నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యక్షేత్ర ఆవరణలో ఉన్న కార్యసిద్ధి వీరహనుమాన్ ఆలయంలో సోమవారం సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలి పారు. కల్యాణోత్సవం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని చెప్పారు.

సంఘటితంతోనే సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి

సూర్యాపేట : సంఘటితంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గవ్వ మహేందర్‌రెడ్డి తోటలో రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డిలు కలిసి రెడ్డి విద్యార్థుల విద్యా నిధికి చేరొక రూ. లక్ష ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల వేణారెడ్డి, గవ్వ మహేందర్‌రెడ్డి, ఏనుగు మధుసూదన్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోదల రంగారెడ్డి, చినుముల సునీల్‌రెడ్డి, కొండపల్లి వెంకటరెడ్డి, పులిచింతల జనార్దన్‌రెడ్డి, భూమిరెడ్డి, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని వినతి

భానుపురి : తమను ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు ఇప్పించాలని కోరుతూ సూర్యాపేట మున్సిపల్ నర్సరీ కార్మికులు ఆదివారం మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 22 మంది ఉద్యోగులం 4 ఏళ్లుగా రూ.9వేల వేతనానికే పనిచేస్తున్నామని తెలిపారు. తమకు పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా రూ.15,600 వేతనం ఇప్పించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమారాణి, రేణుక, అనురాధ, ఉమ, స్వాతి, శినమ్మ, వెంకటమ్మ, రమాదేవి, రేణుక, శ్రీకాంత్, నాగమణి, నరేష్‌నాయక్, సునీల్‌కుమార్, భాస్కర్, గణేష్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న నర్సరీ కార్మికులు

'రాముడి పేరుతో పబ్బం గడుపుతున్న మోదీ'



మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

ఆత్మకూర్ (ఎస్) : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం రాముడి పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఏపూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రతిసారి ఎన్నికల సమయంలో మతం పేరుతో, దేశభక్తి పేరుతో ప్రజల్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, వీరబోయిన రవి, మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, డీవైఎఫ్ఐ నాయకులు సొనబోయిన ఉపేందర్, వెలుగు మధు, శ్రీను, సీఐటీయూ మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మూసిన బడులకు మోక్షం కలిగేనా..

- మద్దిరాల మండలంలో మూతబడిన మూడు ప్రభుత్వ పాఠశాలలు
- పునఃప్రారంభించి, విద్యాబోధన మెరుగుపర్చాలని కోరుతున్న ఆయా గ్రామాల ప్రజలు



గుమ్మడవెల్లిలో మూతబడిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

మద్దిరాల : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలోని చాలా గ్రామాల విద్యార్థులకు మంచి భవిష్యత్‌ను అందించింది. కానీ గత ప్రభుత్వ హయాంలో ఈ పాఠశాలను విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న కారణంతో మూసివేశారు. దీంతో సమీప గ్రామాల్లోని విద్యార్థులకు కొంతమేర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మారుతున్న కాలనికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఇంగ్లిష్ మీడియం చదివేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సమీప గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులను నియోజకవర్గ కేంద్రంలోని మోడల్, గురుకుల, ఇతర ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. దూరభారం ఎక్కువైనప్పటికీ ఆటోలు, బస్సులలో విద్యార్థులను వేరే పాఠశాలలకు పంపుతున్నారు. దీంతో గుమ్మడవెల్లి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య సరిపడా లేదని విద్యాశాఖ అధికారులు పాఠశాలను మూసివేశారు. దీని కారణంగా చాలామంది నిరుపేద విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రోజు ఆటోలలో, బస్సులలో ప్రయాణించాలంటే ఆర్థిక భారం తప్పడంలేదు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేయకుండా విద్యావ్యవస్థను బలోపేతం చేస్తే బాగుండేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గుమ్మడవెల్లిలోని ప్రభుత్వ పాఠశాలను మూసివేయొద్దని గతంలో పలుమార్లు అప్పటి ఎమ్మెల్యేకు విన్నవించినా ఎలాంటి పరిష్కారం లభించలేదని ఆయా గ్రామాలవాసులు అంటున్నారు. అలాగే మద్దిరాల హరిజనకాలనీలోని ఎంపీపీఎస్, తూర్పు తండాలోని ఎంపీపీఎస్‌లను కూడా గతంతో మూసివేశారు. ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మూతపడిన పాఠశాలలను పునఃప్రారంభిస్తామని ప్రకటించడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అన్ని పాఠశాలలను పునఃప్రారంభించాలని, విద్యార్థులకు మరింత మెరుగ్గా నాణ్యమైన బోధన అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

చాలా మంది ఉద్యోగాలు పొందారు



గుమ్మడవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన చాలా మంది మంచి ఉద్యోగాలు పొందారు. చుట్టు పక్క గ్రామాలైన కుక్కడం, మానపురం, లాక్య తండాలు, కొత్తగూడెం, తూర్పుగూడెం గ్రామాల నుంచి చాలామంది విద్యార్థులు వచ్చి చదువుకునే వారు. కానీ ఇప్పుడు ఆ పాఠశాలను మూసివేశారు. వెంటనే పాఠశాలను పునఃప్రారంభించి పూర్వవైభవం తీసుకురావాలి. – వల్లపు నరేష్, పూర్వ విద్యార్థి, కానిస్టేబుల్

పాఠశాలను పునఃప్రారంభించాలి



నేనను ప్రభుత్వ ఉద్యోగిగా స్థిరపడడానికి ఈ పాఠశాలలోని విద్యాబోధన ఎంతో ఉపయోగపడింది. అప్పటి ఉపాధ్యాయులు క్రమ శిక్షణ, చదువును ఎంతో ఉన్నతంగా అందించారు. మాకు మంచి భవిష్యత్‌ను అందించిన పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తాం. పాఠశాలను పునఃప్రారంభించాలి. – బానోతు వీరన్న, కెనరా బ్యాంకు ఉద్యోగి

విద్యార్థుల సంఖ్య తగ్గడం వల్లే..



విద్యార్థులు తగినంత సంఖ్యలో లేకపోవడంతో పాఠశాలలను మూసివేయాల్సి వచ్చింది. మూతపడిన పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావాలి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే ప్రారంభిస్తాం. – రాములు నాయక్, ఎంఈఓ, మద్దిరాల

మరణం లేని మార్క్సిస్ట్ జీవకణం 'లెనిన్'



సూర్యాపేటలో లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాపంథా నాయకులు



సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : కామ్రేడ్ లెనిన్ మరణంలేని మార్క్సిస్ట్ జీవకణమని, ఆయన ప్రతి కమ్యూనిస్టుకు మార్గదర్శి అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. లెనిన్ 100వ వర్ధంతి సందర్భంగా విక్రమ్ భవన్ ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కారింగుల వెంకన్న, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీఓడబ్ల్యూ అధ్యక్షులు చంద్రకళ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ, వీరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోట్లాది ప్రజల గుండెల్లో లెనిన్..

ప్రపంచవ్యాప్తంగా కార్మికుల, పేద వర్గ ప్రజల గుండెల్లో కామ్రేడ్ లెనిన్ సజీవంగా ఉన్నారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, ప్రముఖ జర్నలిస్టు దేగల జనార్దన్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో..

కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జె. నరసింహారావు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో..

తుంగతుర్తి : తుంగతుర్తి మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో మార్క్సిస్ట్ నేత కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడారు. లెనిన్ జీవితం ప్రపంచవ్యాప్తంగా అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, వేర్పుల పరశురాములు, ఉమేష్, చరణ్, జస్వంత్, నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : లెనిన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు



న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో లెనిన్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు



సూర్యాపేటలో సీపీఐ ఆధ్వర్యంలో..

ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

తుంగతుర్తి : అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ యాదగిరిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్‌రెడ్డి, బీఎల్ఓలు స్వరూప, వసంత, అమృత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షాహిన్ బేగం, బీఎల్ఓలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల పరిశీలన

చివ్వెంల : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఉండ్రగొండ, వల్లభాపురం, తుల్జారావుపేట, గుంపుల, జి.తిరుమలగిరి, గుంజలూరు గ్రా మాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఆదివారం తహసీల్దార్ రంగారావు పరిశీలించారు. త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉండడంతో ఆయా గ్రామాల్లోని బీఎల్ఓల వద్ద ఉన్న నూతన దరఖాస్తులను పరిశీలించారు. ఓటు హక్కు కోసం పట్టభద్రులు ఫిబ్రవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ఓటు ఉన్న వారు కూడా తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఎల్ఓలు లక్ష్మి, కోటిరెడ్డి, సూపర్‌వైజర్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.



నాగారం : ఫణిగిరిలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య



చివ్వెంల : జి.తిరుమలగిరి గ్రామంలో ఓటర్ల దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్

ప్రతి డివిజన్‌లో బంజారా భవన్ నిర్మించాలి

కోదాడ : తెలంగాణలోని ప్రతి డివిజన్‌లో బంజారా భవన్‌ను నిర్మించాలని, ఎస్టీల రిజర్వేషన్‌లను 10శాతానికి పెంచాలని, ప్రైవేట్ సంస్థల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం కోదాడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు భావసింగ్, రఘునాయక్ కోరారు. ఆదివారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో అవార్డులు పొందిన గిరిజన ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో భూక్యా సైదానాయక్, హనుమానాయక్, నందలాల్, మోతిలాల్, భూక్యా రవినాయక్, రాజునాయక్, రాగ్యానాయక్, రాంప్రసాద్, సైదానాయక్, పవన్ రాథోడ్, సక్కునాయక్ తదితరులు పాల్గొన్నారు.